క్లుప్తంగా

నేడు ప్రతాప్ అప్పారావు ప్రచారం

నూజివీడు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఈనెల 9న నూజివీడు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఉదయం 8 గంటల నుంచి మీర్జాపురం, మర్రిబంధం, సీతారామపురంలో, సాయంత్రం ఐదు గంటల నుంచి ఎంఎస్ పాలెం, పల్లెర్లమూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 60 మందికి ఉద్యోగాలు

నూజివీడు: పట్టణంలోని శ్రీ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. దివిస్ లేబరేటరీ సంస్థ ప్రతినిధులు క్వాలిటీ కంట్రోల్, ప్రొడక్షన్, క్వాలిటీ ఎస్యూరెన్స్ విభాగాలకు సంబంధించి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రాంగణ ఎంపికలకు మొత్తం 152 మంది అభ్యర్థులు హాజరు కాగా 60 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కంపెనీ సీనియర్ హెచ్ఆర్ రామకృష్ణ, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపికైన వారిని సిద్ధార్థ ఫార్మసీ కళాశాల అధినేత మేడా మోహన్‌రావు అభినందించారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నూజివీడు: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ బుధవారంతో ముగిసింది. 170 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వై. భవానీశంకరి తెలిపారు. వీరిలో నూజివీడు నియోజకవర్గానికి చెందిన వారు 135 మంది, ఇతర నియోజకవర్గాలకు చెందిన వారు 35 మంది ఉన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఏర్పాట్లను ఆర్వో పర్యవేక్షించారు.

సైన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): రాజకీయ పార్టీల నాయకులు సైన్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన నాయకుడు డాక్టర్ మామిడి సీతారామారావు అన్నారు. కొండపల్లిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలన, శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పాలకులపై ఉందన్నారు. ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ రూపొందించిన పీపుల్స్ మేనిఫెస్టోను ఆవిష్కరించారు.

చంద్రబాబు వన్నీ బూటకపు హామీలు

- ఎమ్మెల్యే అభ్యర్థి మేకా ప్రతాప్ అప్పారావు
- సూపర్ సిక్స్ కాదు..ఆరు మోసాలని విమర్శ


గుళ్లపూడిలో ప్రచారం చేస్తున్న మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, నాయకులు

నూజివీడు: చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఇస్తున్నవన్నీ బూటకపు హామీలేనని, వాటిని అమలు చేయాలంటే ఏడాదికి రూ.2 లక్షల కోట్లు అవసరమని, కాబట్టి అవి అమలు చేయడం సాధ్యంకాదని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని మిట్టగూడెం, దిగవల్లిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రచారంలో అడుగడుగునా పూలవర్షం కురిపించారు. ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో చెప్తున్న పథకాలు అమలుకు సాధ్యంకావని, అవి ప్రజలను మభ్యపెట్టేందుకు ఆరు మోసాలని అన్నారు. చంద్రబాబు ఏనాడూ చెప్పింది చేయడన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అందుకే వాటిని నమ్మడం లేదని చెప్పారు. నమ్మకానికి, విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని వైఎస్ జగన్ అమలు చేశారని, ప్రజలంతా మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచి కెల్తే నాని, మాజీ సర్పంచి వెలివల నాగేశ్వరరావు, ఎంపీటీసీలు నరదల ఏసుబాబు, పామర్తి రాంబాబు, నాయకులు వెలివల సీతారామయ్య, పల్లే రవీంద్రరెడ్డి, పుల్లెల్లి రవి, కెల్తే రామారావు, కోపూరి సుధాకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపండి

ముసునూరు: రాష్ట్రాభివృద్ధి కోసం, పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగ వల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గుళ్లపూడి, గుడిపాడు, గోపవరం, పెదపాటివారిగూడెంలో ప్రతాప్ అప్పారావు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ పేదలంతా జగనన్న నవరత్నాల్లోని, సంక్షేమ పథకాల మేలును గుర్తించారని, వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు వారు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజలకు మేలు చేసిన జగనన్న కోసం ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అండగా నిలవాలని కోరారు. గుళ్ళపూడి, గోపవరం గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, నూతన వాటర్ ట్యాంకులు నిర్మించి, పైపులైన్లు వేయించి, అంతర్గత సీసీ రహదారులు అభివృద్ధి చేశామని వివరించారు. స్థానిక యువకులు జగనన్న ప్రచార పాటలకు డ్యాన్సులు వేసి, బాణసంచా, బైక్ ర్యాలీతో ఆద్యంతం సందడి చేశారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ కంబాల కృష్ణవేణి, వైస్ చైర్మన్ బర్మా సీతారామయ్య, ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.


మిట్టగూడెం ప్రచారంలో మాట్లాడుతున్న మేకా ప్రతాప్ అప్పారావు

జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి


బొల్లారెడ్డి విమలమ్మ

మైలవరం: పేదల పక్షపాతి, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగన్‌బాబును మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మేనత్త విమలమ్మ అన్నారు. వైఎస్సార్ సీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌బాబును చేయాలని కోరుతూ బుధవారం విడుదల చేసిన వీడియో వైరల్ అయింది. ఆ వీడియోలో విమలమ్మ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో ఒక సామాన్య వ్యక్తి సర్నాల తిరుపతిరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం జగన్‌బాబు ధైర్యానికి నిదర్శనమన్నారు. ధనికవర్గంతో పాటు సామాన్యుడు కూడా ఎదగాలని, పేదలు, ధనవంతులు అనే తేడా ఉండకూడదని జగన్‌బాబు మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఆయన నిర్ణయాన్ని మనమందరం గౌరవించాలన్నారు. మైలవరం మండలం గణపవరం జమీందారు కోడలిగా, బొల్లారెడ్డి కుమార కోటిరెడ్డి సతీమణిగా తాను గత 50 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు చిరపరిచితురాలినే అని చెప్పారు. పేదలను కూడా ధనవంతుల పక్కన నిలబెట్టాలని తపన పడుతున్న జగన్‌బాబు నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రతి నెలా మీ సంక్షేమం కోసం జగన్‌బాబు బటన్ నొక్కుతున్నారని, ఒక్కసారి ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్‌లు నొక్కి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్‌ను, మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును గెలిపించి, మళ్లీ జగన్‌బాబును ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకురావాలని విమలమ్మ ఓటర్లను కోరారు.

సహజ వనరుల దోపిడీనే వసంత అజెండా

అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి

జి.కొండూరు: నియోజకవర్గంలో సహజవనరుల దోపిడీనే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రధాన అజెండా అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్లు తన అనుచరులతో నియోజకవర్గాన్ని పీల్చి పిప్పి చేసిన ఆయన ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు అవకాశం ఉన్న ప్రతి అడ్డదారిని తొక్కుతున్నాడని విమర్శించారు. వసంత ఎన్నికల ప్రచారం మొత్తం అబద్ధాలతోనే కొనసాగుతోందని ఎద్దేవా చేశారు. వసంత ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా జగనన్న చేసిన సంక్షేమ, అభివృద్ధి పాలనే సర్నాల తిరుపతిరావును గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం


28వ వార్డులో ప్రచారం చేస్తున్న రామిసెట్టి త్రివేణీదుర్గ తదితరులు

నూజివీడు: ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని నూజివీడు మున్సిపల్ చైర్‌పర్సన్ రామిసెట్టి త్రివేణీదుర్గ అన్నారు. పట్టణంలోని 28వ వార్డులో బుధవారం ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వాటి వల్ల ప్రజలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేకా ప్రతాప్ అప్పారావు, కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలవుతాయని, చంద్రబాబును నమ్మితే రాష్ట్రం రాతియుగానికి వెళ్తుందన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని చెప్పారు. ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ అజెండా


కలటూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు

ఆగిరిపల్లి: పేదల సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ అజెండా అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు అన్నారు. చిన్నాగిరిపల్లి, కలటూరు, సగ్గూరులో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. మే 13న జరుగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి మా తండ్రి అయిన మేకా వెంకట ప్రతాప్ అప్పారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. చంద్రబాబు జనసేన, బీజేపీతో కలిసి మరోసారి మోసం చేయడానికి వస్తున్నాడని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వలస వచ్చిన టీడీపీ అభ్యర్థి పార్థసారథి చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల అనూష, వైస్ ఎంపీపీ కొండవరదలు రమేష్, జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సర్పంచులు ఎస్ఎస్ దిలీప్ కుమార్, రాఘవరపు సురేష్, నక్కన బోయిన పండు, వాకా సక్కేశ్వరరావు, జి.హనుమంతరావు పాల్గొన్నారు.

ఇంటింటా వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న చిన్నం రామకోటయ్య

చాట్రాయి: సంక్షేమ పథకాలతో పేదలు అభివృద్ధి చెందుతున్నారని నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా బుధవారం చాట్రాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు ఠంఛన్‌గా అందుతాయని చెప్పారు. ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేకా ప్రతాప్ అప్పారావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దామెర ప్రసాద్‌బాబు, సంకు సత్యనారాయణ, ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. చనుబండలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ దార్ల సోనీ ఆనంద్, మోరంపూడి నాగేశ్వరరావు, వనమా వాసు, వంకిణి వెంకటేశ్వరరావు, జల్లేపల్లి పరమేశ్వరావు పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

తిరువూరు: తెలంగాణ రాష్ట్రం నుంచి మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను తిరువూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గంపలగూడెంలో వేల్పుల ప్రేమకుమార్ 288 తెలంగాణ మద్యం సీసాలను, పంది సాంబశివరావు 213 సీసాలను, యాసారపు నాగమణి 47 మద్యం సీసాలను తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితులను తిరువూరు కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారు.

క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. సంక్షేమాన్ని కొనసాగిద్దాం



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించుకుందామని కొండపల్లి మున్సిపాల్టీ వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. కొండపల్లిలో వైఎస్సార్ సీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎంఏ బేగ్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ షీనాబేగం ముస్లిం ఏరియాలో ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి వైఎస్సార్ సీపీతోనే ముస్లింలకు మేలు జరుగుతుందన్నారు. టీడీపీ కూటమి వస్తే ముస్లింల రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని ఇప్పటికే ప్రకటించారన్నారు. సీఎం వైఎస్ జగన్ 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని ప్రకటించిన విషయం ప్రజలకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేగా కేశినేని నాని, తిరుపతిరావుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీసీ నాయకుడు బాలచందర్, మాజీ వార్డు సభ్యుడు వంగవీటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

తిరువూరు: తెలంగాణ రాష్ట్రం నుంచి మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను తిరువూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గంపలగూడెంలో వేల్పుల ప్రేమకుమార్ 288 తెలంగాణ మద్యం సీసాలను, పంది సాంబశివరావు 213 సీసాలను, యాసారపు నాగమణి 47 మద్యం సీసాలను తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితులను తిరువూరు కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారు.

సహజ వనరుల దోపిడీనే వసంత అజెండా

జి.కొండూరు: నియోజకవర్గంలో సహజవనరుల దోపిడీనే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రధాన అజెండా అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్లు తన అనుచరులతో నియోజకవర్గాన్ని పీల్చి పిప్పి చేసిన ఆయన ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు అవకాశం ఉన్న ప్రతి అడ్డదారిని తొక్కుతున్నాడని విమర్శించారు. వసంత ఎన్నికల ప్రచారం మొత్తం అబద్ధాలతోనే కొనసాగుతోందని ఎద్దేవా చేశారు. వసంత ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా జగనన్న చేసిన సంక్షేమ, అభివృద్ధి పాలనే సర్నాల తిరుపతిరావును గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అన్నివర్గాలకూ వైఎస్సార్ సీపీ అండ

తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకూ సమప్రాధాన్యం ఇస్తోందని, సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు 12వ వార్డులో బుధవారం స్వామిదాసు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాలిమేర డొంక, పాత తిరువూరు, పీటీకొత్తూరులో రోడ్ షో నిర్వహించిన స్వామిదాసు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనన్ని సంక్షేమ పథకాలు ఏపీలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పలు రాష్ట్రాల్లో పేదల సంక్షేమ పథకాల అమలుకు ఏపీ ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఈ నెల 13న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్స్ విజయలక్ష్మి, వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు, పలు విభాగాల నాయకులు పాల్గొన్నారు.

తిరువూరు అభివృద్ధికి కృషి చేస్తా..

తిరువూరు: తమ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తిరువూరు సమస్యలను పక్కా ప్రణాళికతో పరిష్కరిస్తామని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. బుధవారం తిరువూరు పట్టణంలో ఎంపీ అభ్యర్థి కేశినేని నానితో కలిసి ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ సెంటర్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. స్వామిదాసు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని, స్థానికేతరుడ్ని నమ్మి ఓట్లు వేస్తే నిండా ముంచుతాడన్నారు. పట్టణ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తామన్నారు. తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. విజయవాడ రోడ్డులోని స్వామి అయ్యప్ప దేవస్థానం నుంచి బైపాస్‌రోడ్, ఫ్యాక్టరీ సెంటర్, బోస్ సెంటర్, చీరాల సెంటర్ మీదుగా సుమారు 3 గంటల సేపు ర్యాలీ జరిగింది.



తిరువూరులో ప్రచారం చేస్తున్న కేశినేని నాని, స్వామిదాసు, గౌతంరెడ్డి తదితరులు



కంభంపాడులో ఓటు వినియోగాన్ని వివరిస్తున్న ఎంపీటీసీ పుల్లారావు తదితరులు

● ఎ.కొండూరు: తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)లను గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం రామచంద్రాపురం, చీమలపాడు, కృష్ణారావుపాలెం, ఎ.కొండూరు, కంభంపాడు, కోడూరు, రేపూడి, గోపాలపురం, పోలిశెట్టిపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఓట్లను అభ్యర్థించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు

మొర్సుమల్లి(మైలవరం): స్థానికుడిని.. ముఖ్యమంత్రి జగనన్న మీ సేవకుడిగా పనిచేయాలని నన్ను ఎంపిక చేశారు.. ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరం మండలం మొర్సుమల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతిరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు స్థానికేతరులను గెలిపిస్తే మైలవరం నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. స్థానికేతరులు ఐదేళ్లు తమ పబ్బం గడుపుకుని పోతున్నారే కాని నియోజకవర్గం అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. దేవినేని ఉమామహేశ్వరరావు, వసంత వెంకట కృష్ణప్రసాద్‌లు రాజకీయ లబ్ధికోసం ఒక్కటయ్యారని, వీరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మన మైలవరం నియోజకవర్గ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని చెప్పారు. మైలవరం నియోజకవర్గంలో ఉన్న ప్రకృతి సంపదను వీరి వ్యాపారాల అవసరాల కోసం దోచుకుంటున్నారని విమర్శించారు. మన మైలవరాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామని, ఏ సమస్య వచ్చినా అందరం కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకుందామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ ఒకే తాటిపై ఉండి ఈ నెల 13న జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా కేశినేని శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటే నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. సర్పంచ్ మాడపాటి రమాదేవి, ఎంపీపీ ప్రసన్నరాణిస్వామి, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, గర్నెపూడి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ నాయకులు మాడపాటి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు, చంటిబాబు, సర్కారపు కృష్ణ, వడ్డే సురేంద్రనాథ్ పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న తిరుపతిరావు

సర్నాల నాగలక్ష్మి ప్రచారం..

మైలవరం: వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సతీమణి సర్నాల నాగలక్ష్మి అన్నారు. తిరుపతిరావుకు మద్దతుగా మైలవరం బండ్‌గర్, రామకృష్ణ కాలనీలలో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ స్థానికుడు, సామాన్యుడు అయిన సర్నాల తిరుపతిరావును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే అందరికీ అందుబాటులో ఉంటూ మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చన్నారు. ఎంపీగా కేశినేని శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి : విమలమ్మ



మైలవరం: పేదల పక్షపాతి, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగన్‌బాబును మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేనత్త విమలమ్మ అన్నారు. వైఎస్సార్ సీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌బాబును చేయాలని కోరుతూ బుధవారం ఆమె విడుదల చేసిన వీడియో వైరల్ అయింది. ఆ వీడియోలో విమలమ్మ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో ఒక సామాన్య వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం జగన్‌బాబు ధైర్యానికి నిదర్శనమన్నారు. ధనికవర్గంతో పాటు సామాన్యుడు కూడా ఎదగాలని, పేదలు, ధనవంతులు అనే తేడా ఉండకూడదని జగన్‌బాబు మంచి నిర్ణయం తీసుకున్నారని, ఆయన నిర్ణయాన్ని మనమందరం గౌరవించాలన్నారు. మైలవరం మండలం గణపవరం జమీందారు కోడలిగా, బొల్లారెడ్డి కుమార కోటిరెడ్డి సతీమణిగా తాను గత 50 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు చిరపరిచితురాలినే అని చెప్పారు. పేదలను కూడా ధనవంతుల పక్కన నిలబెట్టాలని తపన పడుతున్న జగన్‌బాబు నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రతి నెలా మీ సంక్షేమం కోసం జగన్‌బాబు బటన్ నొక్కుతున్నారని, ఒక్కసారి ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్‌లు నొక్కి విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్‌ను, మైలవరం ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావును గెలిపించి, మళ్లీ జగన్‌బాబును సీఎంగా అధికారంలోకి తీసుకురావాలని విమలమ్మ కోరారు.

ముమ్మరంగా వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు విడివిడిగా ఇబ్రహీంపట్నంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఎంపీగా కేశినేని నాని, ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావును ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని వారి కుమారుడు సర్నాల మణికంఠ, కుమార్తె భవానీ పార్టీ నాయకులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఇంటింటికీ తిరిగి సీఎంగా జగనన్నతో కలిగిన ఆర్థిక ప్రయోజనాలు, పొందిన పథకాలను వివరించారు. మరోసారి సీఎంగా జగనన్న గెలవాల్సిన ఆవశ్యకతను తెలిపారు. కోమటి కోటేశ్వరరావు, నల్ల మోతు లక్ష్మి, ప్రకాష్, మందా నాగమల్లేశ్వరరావు, సురేష్, ఉయ్యూరు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

● కె.తాడేపల్లి(విజయవాడరూరల్): వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. వడ్డెర్ల కాలనీ, సుగాలీల కాలనీల్లో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామ పార్టీ కన్వీనర్ ఎల్.పుండరీక వర్మ, సర్పంచి ఉయ్యూరు గోపాలరావు, ఎంపీటీసీ అజ్మీర బసవమ్మ, బాజీ, చప్పిడి వెంకట దుర్గ, నాయకులు పాల్గొన్నారు.

రాయనపాడు(విజయవాడరూరల్): రాయనపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం సాయంత్రం ఆ పార్టీ నాయకులు రాయనపాడులో ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కాలనీ శాంతినగర్‌లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బ్రోచర్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని నానికి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచి తలారి సాంబశివరావు, మల్లాది వెంకటేశ్వరరావు, బి.కాశేశ్వరరావు, పెయ్యల కిషోర్, దొంతగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు తాడేపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

జగనన్నతోనే సంక్షేమ పాలన..

కిలేశపురం(ఇబ్రహీంపట్నం): సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య అన్నారు. కిలేశపురంలో బుధవారం జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్నాయని చెప్పారు. భవిష్యత్‌లో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, సర్నాల తిరుపతిరావును గెలిపించాలని కోరారు. డమ్మీ ఈవీఎంతో ఓటువేసే ప్రక్రియపై అవగాహన కల్పించారు. మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, వైస్ ఎంపీపీ బాణావత్ నాగ బాలమ్మ, దుర్గ గుడి కమిటీ సభ్యుడు చింకా శ్రీనివాసరావు, బాణావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పథకాలతో అన్నివర్గాలకు మేలు

ఏఎంసీ మాజీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి

పుట్రేల (విస్సన్నపేట): పేదల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పుట్రేల గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుడి ఇంటిముంగిటకే అందించటంతో పాటు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశారని చెప్పారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి మంచి చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సర్పంచ్ కారుమంచి స్వాతి, ఎంపీటీసీ సభ్యుడు జి. నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. అలాగే విస్సన్నపేటలోని అన్ని వార్డులలో బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వామిదాసు, కేశినేని నానిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.



పుట్రేలలో ప్రచారం చేస్తున్న నాయకులు

సైన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): రాజకీయ పార్టీల నాయకులు సైన్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన నాయకుడు డాక్టర్ మామిడి సీతారామారావు అన్నారు. కొండపల్లిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలన, శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పాలకులపై ఉందన్నారు. ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ రూపొందించిన పీపుల్స్ మేనిఫెస్టోను ఆవిష్కరించారు.